ఆకాశవాణి హైదరాబాద్ కేంద్రం

ప్రాంతీయ వార్తా విభాగం

జాతీయ వార్తలు

తేదీ.25.03.2026 సమయం. 07.05 గంటలు

ముఖ్యాంశాలు

1. ప్రధానమంత్రి నరేంద్ర మోదీ అమెరికా అధ్యక్షుడు డొనాల్డ్ ట్రంప్ తో పశ్చిమాసియాలో పరిస్తితుల గురించి నిన్న ఫోన్ లో చర్చించారు. పశ్చిమాసియా ఘర్షణ వల్ల భవిష్యత్తులో వచ్చే దీర్ఘకాలిక ప్రభావాలను ఎదుర్కొనేందుకు ఏడు సాధికారిక బృందాలను ఏర్పాటు చేస్తున్నట్లు ప్రధానమంత్రి ప్రకటించారు.
2. దేశంలో తగినంత పెట్రోల్, డీజిల్ నిల్వలు ఉన్నాయని, దేశీయంగా ఎల్‌పిజి (LPG) ఉత్పత్తిని పెంచామని అన్ని రిఫైనరీలు అత్యధిక సామర్థ్యంతో పనిచేస్తున్నాయని కేంద్ర ప్రభుత్వం స్పష్టం చేసింది.
3. లోకసభలో ఆర్థిక బిల్లు 2026పై జరిగిన చర్చకు ఆర్థిక మంత్రి నిర్మలా సీతారామన్ ఈరోజు సమాధానం ఇవ్వనున్నారు.
4. మొదటి ఖేలో ఇండియా గిరిజన క్రీడలు ఈరోజు ఛత్తీస్ గఢ్ లో ప్రారంభమవుతాయి.

------------------------

**PM – US PREZ**

అమెరికా అధ్యక్షుడు డోనాల్డ్ ట్రంప్ ప్రధానమంత్రి నరేంద్ర మోదీకి నిన్న ఫోన్ కాల్ చేసి సంభాషించారు. పశ్చిమాసియాలోని తాజా పరిస్థితులపై తాము అభిప్రాయాలను పంచుకున్నట్లు మోదీ సోషల్ మీడియా పోస్టులో తెలిపారు. పశ్చిమాసియాలో ఉద్రిక్తతలు తగ్గి వీలైనంత త్వరగా శాంతి పునరుద్ధరణ జరగాలని, అలాగే ప్రపంచం మొత్తానికి అత్యంత కీలకమైన హార్ముజ్ జలసంధి తెరిచి ఉంటూ సురక్షితంగా అందరికీ అందుబాటులో ఉండేలా చూడాలని భారతదేశం కోరుకుంటున్నట్లు ప్రధానమంత్రి పేర్కొన్నారు. శాంతి, స్థిరత్వం కోసం తీసుకునే చర్యల విషయంలో ఇరు దేశాలు నిరంతరం టచ్‌లో ఉండాలని తాము పరస్పరం

అంగీకరించినట్లు మోదీ తెలిపారు. అలాగే నిన్న శ్రీలంక అధ్యక్షుడు అనూర కుమార దిస్సానాయకేతో కూడా ప్రధానమంత్రి ఫోన్ ద్వారా మాట్లాడారు. వీరిద్దరి సంభాషణలో పశ్చిమాసియాలో మారుతున్న పరిస్థితులు, ముఖ్యంగా ప్రపంచ ఇంధన భద్రతకు వాటివల్ల ఏర్పడుతున్న అంతరాయాలపై ప్రధానంగా చర్చించినట్లు మోదీ ఒక సోషల్ మీడియా పోస్టులో వెల్లడించారు.

**NSD**

**---------------------**

**PM - RS ADDRESS**

పశ్చిమాసియా యుద్ధం వల్ల భవిష్యత్తులో వచ్చే దీర్ఘకాలిక ప్రభావాలను ఎదుర్కొనేందుకు ప్రధానమంత్రి నరేంద్ర మోదీ ఏడు సాధికారిక బృందాలను (ఎంపవర్డ్ గ్రూప్స్) ఏర్పాటు చేస్తున్నట్లు ప్రకటించారు. ఈ సంక్షోభాన్ని తిప్పికొట్టడానికి రాష్ట్రాలు కేంద్రంతో కలిసి 'టీమ్ ఇండియా' స్ఫూర్తితో పనిచేయాలని ఆయన పిలుపునిచ్చారు. ఈ యుద్ధం వల్ల తీవ్రమైన దుష్ప్రభావాలు ఉంటాయని హెచ్చరించిన మోదీ, ఈ ఏడు సాధికారిక బృందాలు యుద్ధ పర్యవసానాలను పర్యవేక్షిస్తూ ఇంధనం, ఎరువులు, గ్యాస్, సప్లయ్ చైన్ ద్రవ్యోల్బణం వంటి అంశాలపై వ్యూహాలను రూపొందిస్తాయని తెలిపారు.

**S/B- PM MODI**

పశ్చిమాసియాలో శాంతి పునరుద్ధరణకు చర్చలు దౌత్యం మాత్రమే ఏకైక మార్గమని భారతదేశ వైఖరిని రాజ్యసభలో చేసిన ఒక ప్రకటనలో ప్రధానమంత్రి పునరుద్ఘాటించారు. ఉద్రిక్తతలను తగ్గించాల్సిన అవసరాన్ని చెప్పడానికి మన దేశం ఇరాన్, ఇజ్రాయెల్ అమెరికా సహా అన్ని పక్షాలతో నిరంతరం టచ్‌లో ఉందని మోదీ చెప్పారు. ఈ యుద్ధం వల్ల ముడి చమురు, గ్యాస్ ఎరువులు వంటి నిత్యావసర వస్తువుల సరఫరా విషయంలో భారతదేశం మునుపెన్నడూ లేని సవాళ్లను ఎదుర్కొంటున్నట్లు అంగీకరిస్తూనే, భవిష్యత్తులో మనకు "స్వయం సమృద్ధి మాత్రమే ఏకైక మార్గం" అని ప్రధానమంత్రి స్పష్టం చేశారు.

**NSD**

**---------------------**

**WEST ASIA - DAILY BRIEFING**

దేశంలో తగినంత పెట్రోల్, డీజిల్ నిల్వలు ఉన్నాయని, దేశీయంగా ఎల్‌పిజి (LPG) ఉత్పత్తిని పెంచామని అన్ని రిఫైనరీలు అత్యధిక సామర్థ్యంతో పనిచేస్తున్నాయని ప్రభుత్వం భరోసా ఇచ్చింది. పశ్చిమాసియాలో ఇటీవలి పరిణామాలపై న్యూఢిల్లీలో జరిగిన అంతర-మంత్రిత్వ శాఖల మీడియా సమావేశంలో పెట్రోలియం ఖనిజ వాయువు మంత్రిత్వ శాఖ సంయుక్త కార్యదర్శి సుజాత శర్మ మాట్లాడుతూ.. పౌరులు వదంతులను నమ్మవద్దని, ఆందోళనతో అవసరానికి మించి కొనుగోళ్లు చేయవద్దని కోరారు. పైప్‌లైన్ మౌలిక సదుపాయాలు అందుబాటులో ఉన్న చోట ఐదు రోజుల్లోగా రెసిడెన్షియల్ పాఠశాలలు, కళాశాలలు, కమ్యూనిటీ అంగన్‌వాడీ వంటశాలలకు పైప్డ్ నేచురల్ గ్యాస్ (PNG) కనెక్షన్లు ఇవ్వాలని సిటీ గ్యాస్ డిస్ట్రిబ్యూషన్ కంపెనీలను ప్రభుత్వం ఆదేశించినట్లు ఆమె తెలిపారు.

**Byte- Sujata Sharma**

ఎల్‌పిజి సరఫరాపై కొంత ప్రభావం పడిందని, అయితే ఎల్‌పిజి డిస్ట్రిబ్యూటర్‌ల వద్ద ఎక్కడా నిల్వలు పూర్తిగా నిలిచిపోయినట్లు (డ్రై-అవుట్) నివేదికలు రాలేదని ఆమె స్పష్టం చేశారు.

ఓడరేవులు, షిప్పింగ్ జలమార్గాల మంత్రిత్వ శాఖ ప్రత్యేక కార్యదర్శి రాజేష్ కుమార్ సిన్హా మాట్లాడుతూ.. దేశంలో ఏ ఓడరేవు వద్ద కూడా రద్దీ (కంజెషన్) లేదని, సముద్ర వాణిజ్యం ఎలాంటి అంతరాయం లేకుండా కొనసాగేలా ప్రభుత్వం చర్యలు తీసుకుంటోందని పునరుద్ఘాటించారు. సుమారు 45 వేల మెట్రిక్ టన్నుల ఎల్‌పిజితో వస్తున్న 'పైన్ గ్యాస్' దాదాపు 47 వేల 600 మెట్రిక్ టన్నుల ఎల్‌పిజితో వస్తున్న 'జగ్ వసంత్' అనే రెండు భారతీయ ఎల్‌పిజి నౌకలు హోర్ముజ్ జలసంధిని సురక్షితంగా దాటి దేశం వైపు వస్తున్నాయని ఆయన చెప్పారు.

**Byte- Rajesh kumar sinha**

విదేశీ వ్యవహారాల మంత్రిత్వ శాఖలో గల్ఫ్ వ్యవహారాల అదనపు కార్యదర్శి అసీమ్ ఆర్. మహాజన్ మాట్లాడుతూ.. గల్ఫ్ పశ్చిమాసియా ప్రాంతంలో మారుతున్న పరిస్థితులను ప్రభుత్వం నిరంతరం నిశితంగా పరిశీలిస్తోందని చెప్పారు. ఆ ప్రాంతంలో ఉన్న పెద్ద సంఖ్యలోని భారతీయ సమాజం భద్రత సంక్షేమానికి తాము అత్యంత ప్రాధాన్యత ఇస్తున్నామని తెలిపారు.

**Byte- Aseem Mahajan**

**NSD**

---------------------

**PARLIAMENT TODAY**

లోక్‌సభలో ఆర్థిక బిల్లు 2026పై జరిగిన చర్చకు ఆర్థిక మంత్రి నిర్మలా సీతారామన్ ఈరోజు సమాధానం ఇవ్వనున్నారు. ఆర్థిక సంవత్సరం 2026-2027కు సంబంధించి కేంద్ర ప్రభుత్వ ఆర్థిక ప్రతిపాదనలను అమలు చేయడం కోసం ఈ బిల్లును ఉద్దేశించారు. అలాగే సెలెక్ట్ కమిటీ నివేదిక ప్రకారం ఇన్సాల్వెన్సీ అండ్ బ్యాంక్రప్ట్సీ కోడ్ (సవరణ) బిల్లు 2025ను కూడా లోక్‌సభ పరిశీలనకు స్వీకరించనుంది. ఈ బిల్లు ఇన్సాల్వెన్సీ అండ్ బ్యాంక్రప్ట్సీ కోడ్ 2016ను మరింత సవరించడానికి ఉద్దేశించబడింది.

ఈరోజు రాజ్యసభలో కేంద్ర సాయుధ పోలీసు బలగాల (జనరల్ అడ్మినిస్ట్రేషన్) బిల్లు 2026ను హోం మంత్రి అమిత్ షా ప్రవేశపెట్టనున్నారు. కేంద్ర సాయుధ పోలీసు బలగాలలో గ్రూప్-ఎ జనరల్ డ్యూటీ అధికారులు  ఇతర అధికారుల నియామకం, సేవా నిబంధనలను నియంత్రించే సాధారణ నియమాలను  ఈ బలగాలకు సంబంధించిన ఇతర నిబంధనలను క్రమబద్ధీకరించడానికి ఈ బిల్లు ఉద్దేశించబడింది. వీటితో పాటు ట్రాన్స్‌జెండర్ వ్యక్తుల (హక్కుల పరిరక్షణ) చట్టం 2019 కూడా ఈరోజు సభ పరిశీలన  ఆమోదం కోసం ఎజెండాలో చేర్చబడింది. ఈ బిల్లు నిన్న లోక్‌సభలో ఆమోదం పొందింది.

**NSD**

---------------------

**AIR INDIA**

ఎయిర్ ఇండియా ఎయిర్ ఇండియా ఎక్స్‌ప్రెస్ సంస్థలు కలిసి ఈ రోజు పశ్చిమాసియా ప్రాంతానికి అక్కడి నుండి భారతదేశానికి మొత్తం 26 షెడ్యూల్డ్ నాన్-షెడ్యూల్డ్ విమానాలను నడపనున్నాయి. ఈ రెండు విమానయాన సంస్థలు జెడ్డాకు అక్కడి నుండి తమ షెడ్యూల్డ్ సేవలను యథావిధిగా కొనసాగిస్తాయని, ఈ రోజు భారతదేశం జెడ్డా మధ్య మొత్తం 8 విమానాలు నడుస్తాయని ఎయిర్ ఇండియా ఒక సోషల్ మీడియా పోస్టులో తెలిపింది.

**NSD**

---------------------

**DITI**

ఢిల్లీ ముఖ్యమంత్రి రేఖ గుప్తా కేంద్ర ప్రభుత్వ నీతి ఆయోగ్ (NITI Aayog) తరహాలోనే ఢిల్లీలో ఒక కొత్త మేధో మథన సంస్థ థింక్ ట్యాంక్ - ఢిల్లీ ఇన్స్టిట్యూషనల్ థింక్ ట్యాంక్ (DITI) - ను ఏర్పాటు చేయాలని ప్రభుత్వం యోచిస్తున్నట్లు ప్రకటించారు. ఢిల్లీ నగరాన్ని అత్యాధునిక సాంకేతిక పరిజ్ఞానం తయారీ రంగానికి (మాన్యుఫ్యాక్చరింగ్) కేంద్రంగా మార్చేందుకు కొత్త సెమీకండక్టర్ డ్రోన్ పాలసీలను ప్రవేశపెట్టనున్నట్లు ఆమె తెలిపారు.

**NSD**

---------------------

**UCC - GUJRAT**

గుజరాత్ శాసనసభ నిన్న ఏడు గంటల సుదీర్ఘ చర్చ తర్వాత ఉమ్మడి పౌర స్మృతి (UCC) బిల్లును మూజువాణి ఆమోదించింది. ఈ బిల్లు మతంతో సంబంధం లేకుండా వివాహం, విడాకులు, వారసత్వం సహజీవనం వంటి అంశాలను నియంత్రించడానికి అందరికీ వర్తించే ఒకే రకమైన ఉమ్మడి చట్టపరమైన వ్యవస్థను ప్రతిపాదిస్తోంది.

**NSD**

---------------------

**KHELO INDIA**

మొదటి ఖేలో ఇండియా గిరిజన క్రీడలు (ట్రైబల్ గేమ్స్) ఈరోజు ఛత్తీస్‌గఢ్‌లో ప్రారంభం కానున్నాయి. ఏప్రిల్ 3వ తేదీ వరకు కొనసాగే ఈ క్రీడలలో అథ్లెటిక్స్, హాకీ, ఫుట్‌బాల్, విలువిద్య (ఆర్చరీ), రెజ్లింగ్, వెయిట్‌లిఫ్టింగ్ ఈత (స్విమ్మింగ్) సహా మొత్తం ఏడు క్రీడా విభాగాలలో పోటీలు జరగనున్నాయి. వీటితో పాటు మల్లఖంబ్ కబడ్డీ ఆటలను ప్రదర్శన క్రీడలుగా (డెమో స్పోర్ట్స్) చేర్చారు. ఈ ఖేలో ఇండియా గిరిజన క్రీడలు ఛత్తీస్‌గఢ్‌లోని మూడు నగరాలైన రాయ్‌పూర్, జగదల్‌పూర్ అంబికాపూర్‌లలో జరగనున్నా .

**NSD**

---------------------

**PM – US PREZ**

Prime Minister Narendra Modi recieved a call from US President Donald Trump yesterday. In a social media post, Mr Modi said, during their conversation they

exchanged views on the situation in West Asia. The Prime Minister said that India supports de-escalation and restoration of peace at the earliest, ensuring that the Strait of Hormuz remains open, secure and accessible which is essential for the whole world. Mr Modi said that they agreed to stay in touch regarding efforts towards peace and stability. The Prime Minister also held a telephonic conversation with Sri Lankan President Anura Kumara Dissanayake yesterday. In a social media post, Mr Modi said that they discussed the evolving situation in West Asia with particular focus on disruptions affecting global energy security. They reviewed progress on key initiatives aimed at strengthening India-Sri Lanka energy cooperation and enhancing regional security.

**PM - RS ADDRESS:** Prime Minister Narendra Modi has announced the constitution of seven empowered groups to deal with potential long-term impacts of the West Asia conflict and urged states to work with the Centre in a 'Team India' approach to ward off the crisis. Flagging 'serious side effects of the war', Mr Modi said that the seven empowered groups will deal with the consequences of war and evolve strategies on fuel, fertilisers, gas, supply chains and inflation. In a statement in the Rajya Sabha, Prime Minister reiterated India's position of dialogue and diplomacy as the only solutions to the restoration of peace in West Asia. Mr Modi also said India is in constant touch with all parties, including Iran, Israel and the United States, to stress de-escalation. While admitting to the unprecedented challenges the war is posing for India in terms of supply of essential goods, including crude, gas and fertilisers, the Prime Minister said going forward "self-reliance is the only option". Acknowledging that the situation is constantly changing, the Prime Minister called upon citizens to remain prepared for any eventuality. Noting that the war has created a serious energy crisis globally, Mr Modi also warned miscreants against taking advantage of crisis, and has asked state governments to check black marketing and hoarding. In such a critical situation, it is essential that a united voice of peace and dialogue goes out to the entire world from this Upper House of India's Parliament, Mr Modi said. He asserted that the government is trying to procure gas and crude oil from all available sources, and efforts on this front will continue in the coming days to ensure that the common people are not affected.

**WEST ASIA - DAILY BRIEFING:** Government has assured that there is a sufficient stock of petrol and diesel in the country and domestic production of LPG has been stepped up and all refineries are operating at the highest capacity. Addressing an inter-ministerial briefing on recent developments in West Asia held in New Delhi, Joint Secretary, Ministry of Petroleum and Natural Gas, Sujata Sharma urged citizens to stop believing in rumours and avoid panic buying. She said, government has directed city gas distribution companies to connect

residential schools and colleges, community and Anganwadi kitchens through piped natural gas within 5 days wherever pipeline infrastructure is available in the near vicinity. Talking about PNG Expansion, She said that on Monday around 7 thousand 500 domestic and commercial connections have been provided. Joint Secretary said that supply of LPG is affected due to prevailing geopolitical situation but a lot of cargo has been lined up. She added that no dry-out has been reported at LPG distributorships. **(Byte- Sujata Sharma)**
Special Secretary of the Ministry of Ports, Shipping and Waterways  Rajesh Kumar Sinha reiterated that no ports are facing congestion and the government is ensuring that maritime trade continues without disruption. He informed that 2 Indian flagged LPG carriers - Pine Gas which is carrying 45 thousand MT LPG and Jag Vasant which is carrying around 47 thousand 600 MT LPG have safely crossed Strait of Hormuz and are heading towards the country. **(Byte- Rajesh kumar sinha)** External Affairs Ministry's Additional Secretary (Gulf) Aseem R Mahajan said that government  continues to closely monitor the evolving situation in the Gulf and the West Asia region. He said that ensuring the safety, security and well-being of the large Indian community in the region is our utmost priority. He informed that since February 28, around 4 lakh 2 thousand passengers have returned from the Gulf region to India. He said that today, around 85 flights are expected to operate from airports in UAE to India. **(Byte- Aseem Mahajan)** External Affairs Ministry Spokesperson Randhir Jaiswal said that EAM Dr S Jaishankar held discussions with the US Secretary of State on the situation in West Asia and its global economic implications, particularly energy security. He also spoke with Sri Lanka's Counterpart, where both sides reviewed the repercussions of the ongoing conflict. The Spokesperson said that the Minister reaffirmed India's commitment to Neighbourhood First and Mission SAGAR. He said that The minister also met GCC ambassadors in New Delhi to exchange views on the crisis, while thanking them for their continued support to the large Indian community in the region. **(Byte- Randhir Jaiswal)**

**<><><>**

Air India and Air India Express will together operate a combined total of 26 scheduled and non-scheduled flights, to and from the West Asia region today. In a social media post, Air India said that both carriers will continue operating their respective scheduled services to and from Jeddah, with a total of 8 flights between India and Jeddah.

**<><><>**

Delhi Chief Minister Rekha Gupta has announced that the government plans to establish a new think tank - Delhi Institutional Think Tank (DITI) - on the lines of NITI Aayog. She said new semiconductor and drone policies will be introduced to position the city as a hub for advanced

technology and manufacturing. During the presentation of Budget 2026-27, the Chief Minister also announced that, to improve governance, 13 mini secretariats will be set up at a cost of 100 crore rupees to offer integrated public services.

**<><><>**

The Gujarat Assembly has passed the Uniform Civil Code (UCC) Bill with majority voice vote after a marathon debate of more than seven hours yesterday. The bill proposes a common legal framework to govern marriage, divorce, succession and live-in relationships irrespective of religion.

**<><><>**

**KHELO INDIA**

The first Khelo India Tribal Games will begin in Chhattisgarh today. The games, which will continue till April 3, will feature events in seven sports disciplines, including athletics, hockey, football, archery, wrestling, weightlifting and swimming. In addition, mallakhamb and kabaddi have been included as demo sports. The Khelo India Tribal Games will be held in three cities of Chhattisgarh - Raipur, Jagdalpur and Ambikapur. In Raipur, competitions in football, hockey, archery, swimming, weightlifting and kabaddi will take place. Bastar will host athletics events, while Sarguja will host wrestling and mallakhamb competitions. More than three thousand tribal athletes and officials from around thirty States and Union Territories across the country will participate in the Games. The inauguration ceremony of the Khelo India Tribal Games will be held today, in Raipur. Union Sports and Youth affairs minister Dr. Mansukh Mandaviya will inaugurate the games.

**SHUKLA MP-I 25.03.2026**

**PARLIAMENT TODAY**

In Lok Sabha today, Finance Minister Nirmala Sitharaman will reply to the discussion on The Finance Bill, 2026. The bill seeks to give effect to the financial proposals of the Central Government for the financial year 2026-2027. The Lok Sabha is also scheduled to take up the The Insolvency and Bankruptcy Code (Amendment) Bill, 2025. The bill seeks to further amend the Insolvency and Bankruptcy Code, 2016, be taken into consideration, as reported by the Select Committee.

In Rajya Sabha today, Home Minister Amit Shah is scheduled to introduce The Central Armed Police Forces (General Administration) Bill, 2026. The bill seeks to regulate the general rules governing the recruitment and conditions of service of Group A General Duty Officers and

other officers in the Central Armed Police Forces and other rules regarding these forces. In addition to it, Transgender Persons (Protection of Rights) Act, 2019 is also listed in the today's business of the house for consideration and passing. The bill was passed by Lok Sabha yesterday.

**AMAN/SAMARTH/0623**